



నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 10 డిసెంబర్ 2024 పేజీలు 8


# రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తా

**వెనుకబాటు తనానికి గురైన మైనార్టీల ఎదుగుదల కొరకు కృషి చేస్తా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్**





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా ముస్తాక్ అహ్మద్ సోమవారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో అట్టహాసంగా ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనమండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్రావు, నక్క ఆనంద్ బాబు,తదితరులు తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకులు, రాష్ట్ర వ్యాప్త మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, 2



## రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి

**వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 37, 54, 55 •2

గంజాయి, ఇసుక అక్రమ రవాణాపై

## ఉక్కుపాదం మోపుతాం



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు

వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

ఏసీపీ తిలక్

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు మండలంలో చిల్ల కల్లు పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ తిలక్, సీఐ వెంకటేశ్వర్లు వార్షిక రికార్డుల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏసిపి తిలక్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులపై సూచనలు వాటి పరిష్కార మార్గం చెప్పడం జరిగిందని అన్నారు. రికార్డులు తనిఖీలు చేసి కేసుల పెండింగ్ లేకుండా చూడాలని సలహాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత ఎన్నికల్లో జరిగిన గొడవలు వాటి పురోగతి ఎలా ఉందో పరిశీలించడం జరిగిందని అన్నారు. గ్రామాలల్లో జరిగిన ఎన్నికల్లో ఎవ్వరైనా మిగతా 2లో...





సభ్యత్వ నమోదుని

## వేగవంతం చేయండి

**టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు సూచించారు. 2

సూర్య ఎఫెక్ట్

(మొదటిపేజీ తరువాయి)

## సభ్యత్వ నమోదుని వేగవంతం చేయండి

సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా జరగక పోవడానికి గల కారణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 30శాతం మంది ఓటర్లకు సభ్యత్వం ఇచ్చేలా పార్టీ నేతలు కృషి చేయాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పర్యవేక్షిస్తున్న బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ రానున్న పది రోజులు పార్టీ శ్రేణులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమం పై దృష్టి పెట్టాలని, సిబ్బందికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నేతలు మండవ బాలవర్ధిరావు, కొల్లురి వేంకటేశ్వర రావు, రావి నాగేశ్వర రావు, బండే శ్రీను, మెండు లక్ష్మణ రావు, మోర్ల రాంబాబు, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తా

భారీ ఎత్తున పాల్గొని చైర్మన్‌గా నియమితులైన మూలాన ముస్తాక్ అహ్మద్‌నికి అభివాదములు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనకు రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చి గతంలో రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలకు సేవ చేసే అవకాశం కల్పించారని, ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలపై దాడులు అకృత్యాలు మైనార్టీలను తీవ్రంగా అణిచివేత కార్యక్రమాలు జరిగినప్పుడు మైనార్టీల సమస్యలే పరిష్కారం ధ్యేయంగా అక్కడికి వెళ్లి వారి సమస్యలపై పోరాడి గత ప్రభుత్వ అణిచివేత విధానాలకు వ్యతిరేకంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు మొక్కవోని ధైర్యంతో పోరాడి నాడు రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజారిటీని కట్టబెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అనేక సవాళ్లను అనేక కేసులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకే సొంతం అని తెలిపారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పజెప్పడంపై హర్షం వ్యక్తం చేశారు. తన అధినేత తన పై పెట్టుకున్న నమ్మకానికి ప్రతిఫలంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అభివృద్ధి కొంకు తద్వారా రాష్ట్రవ్యాప్తంగా వెనుకబాటు తనానికి గురైన మైనార్టీలను గుర్తించి వారిని ఆర్థికపరంగా విద్యాపరంగా ఎదుగుదల కొరకు తమ వంతు పూర్తి కృషి చేస్తానని తెలిపారు. తన ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిరథ మహారధులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీడీపీ అగ్ర నాయకులకి శాసనసభ్యులకు కార్యకర్తలకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్ పైన, ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ని కలిసి శ్రీ చైతన్య ప్రిన్సిపల్, పాఠశాలపై ఎస్ఎఫ్ఐ నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సి. హెచ్. వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్ మాట్లాడుతూ పెనుగంచిప్రోలు శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు తొమ్మిదవ తరగతి చదువుతున్నా విద్యార్థులపై చెక్క కర్రతో విపరీతంగా కొట్టడంతో జి.ఉమారాణి అనే విద్యార్థిని నరాలపై బలంగా తగలడంతో కుప్పకూలి పడిపోగా దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి తీసుకెళ్ళి వైద్య అందించారని, జరిగిన ఘటనపై తల్లిదండ్రులు ప్రశ్నించిన సందర్భంలో ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. గతంలో కుడా ఇలాంటి ఘటనలు పాఠశాలలో అనేకం జరిగాయనీ విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారని అన్నారు. పాఠశాలలో ఇంత జరిగిన ఎంఈఓ, డివైఈఓ ఇప్పటివరకు స్పందించలేదనీ అన్నారు. డివైఈఓ, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ ఘటనపై విచారణ జరిపి శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## తమ్మిరెడ్డి శివశంకర్‌ను కలిసిన మనుబోలు శ్రీనివాసరావు

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ను సోమవారం విజయవాడ గవర్నమెంట్ ప్రెస్ చైర్మన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ యువత ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో త్వరలో చైర్మన్ శివశంకర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయటానికి చర్చించినట్లు తెలిపారు. ప్రతి ఇంట్లో ఓ పారిశ్రామికవేత్త ను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూర దృష్టితో ఆలోచించి నూతన పారిశ్రామిక విధానానికి శ్రీకారం చుట్టారని శివశంకర్ తనకు తెలిపినట్లు తెలిపారు.

# త్యాగశీలి సోనియా గాంధీ



### రెండుసార్లు ప్రధానమంత్రి పదవిని సైతం త్యజించారు

### దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారు

### అత్యంత శక్తివంతమైన మహిళా నాయకురాలలో సోనియాగాంధీ ఒకరు

### కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78 వ జన్మదినం సందర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు గొల్లు కృష్ణ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 2004, 2009 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో యూపీఏ ప్రభుత్వం ఘన విజయం సాధించిన అనంతరం అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ యూపీఏ చైర్‌పర్సన్‌గా ఉన్న సోనియా గాంధీని కేంద్రంలో అధికారాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించగా, దేశంలోనే ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ని రెండుసార్లు ప్రధానమంత్రిని చేసి దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిన ఘనత మన సోనియా గాంధీకి దక్కుతుందని కొనియాడారు. అఖిలభారత జాతీయ కాంగ్రెస్ కి అత్యధికంగా ఏకధాటిగా 19 సంవత్సరాలు అధ్యక్షురాలుగా పనిచేసి సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చుక్కానిలా మారారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళా నాయకురాలలో సోనియాగాంధీ ఒకరని, యావత్ దేశ రాజకీయాలను శాసించిన ధీర వనిత అని, ఆమె ప్రస్థానంలో ఎందరో రాజకీయ కురువృద్ధులను సమర్థవంతంగా ఢీకొట్టారని తెలియజేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా కానీ సమాచార హక్కు చట్టం ప్రవేశ పెట్టడం ద్వారా గాని యూపీఏ ప్రభుత్వంలో ఆమె ఎన్నో చారిత్రాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని తెలియజేశారు. ఒక ప్రధానికి కోడలుగా, ఒక ప్రధానికి భార్యగా ఉండి అత్తయ్య ఇందిరాగాంధీని భర్త రాజీవ్ గాంధీ హత్యలను చూసి కూడా తట్టుకొని దేశం కోసం దేశ ప్రజల కోసం నిలబడ్డారు కొడుకు అది తెలియజేశారు. తనయుడు రాహుల్ గాంధీని రెండు పర్యాయాలు ప్రధానమంత్రి చేసే అవకాశం ఉన్నా కూడా దేశ ప్రగతి కోసం దేశాభివృద్ధి లక్ష్యంగా మన్మోహన్ సింగ్‌ని ప్రధాని చేసిన సాహసోపేత నిర్ణయం భారతదేశంలో ఎప్పటికీ మర్చిపోలేదు.. ఏళ్ల తరబడి బ్రిటిష్ వారి కబంధహస్తాల లో మగ్గిపోతున్న భారతదేశాన్ని దేశ ప్రజలని విముక్తి చేయటం కోసం.. స్వాతంత్రం సాధించటం కోసం స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీని మరల అధికారంలో కి తీసుకు రావాల్సిన అవసరం ఎంతో ఉందని..ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబంలో నుంచి వచ్చిన రాహుల్ గాంధీని.. మత విద్వేషాలతో రగిలిపోతున్న తరుణంలో ఈ దేశంలో శాంతిని నెలకొల్పడానికి తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా అహర్నిశలు శ్రమిస్తున్న రాహుల్ గాంధీని దేశ ప్రజలు ప్రధాని చేయవలసిన అవసరం ఉంది అని, సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా ప్రజలకు జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు, కార్యకర్తలకు గొల్లు కృష్ణ పిలుపునిచ్చారు.



# గంజాయి, ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం







(మొదటిపేజీ తరువాయి)

నేరస్తులు ఉంటే వాటి రికార్డులు చూడటం జరిగిందని అన్నారు. పాత నేరస్తులు వాళ్ళ వివరాలు తెలుసుకొని వాళ్ళ నడవడిక వారిలో కొందరైనా మంచి మార్గంలో జీవిస్తున్నారని తెలుసుకోవడం జరిగిందన్నారు. గంజాయి, ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు.ఎవ్వరైనా శాంతి భద్రతలపై విఘాతం కలిగిస్తే సహించేదే లేదన్నారు.ఈ స్టేషన్ బోర్డర్ పోలీస్ స్టేషన్ అవ్వడం వల్ల ఏడు చోట్ల చెక్ పోస్టు పెట్టడం జరిగిందని అన్నారు.ప్రతి చెక్ పోస్ట్ వద్ద హైవే పై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైవే పై ప్రమాదాలు జరగకుండా హైవే పై బోర్డులు సేఫ్టీ ప్రికాషన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నమన్నారు. అంతర్ రాష్ట్ర దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా పెట్టి ఇద్దరు దొంగలను పట్టుకోవడం జరిగిందన్నారు.ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ పై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ విధిగా ధరించాలన్నారు.హెల్మెట్ ధరించకపోతే వారిపై కేసు నమోదు చేసి అపరాద రుసుం వేసి ఆ సొమ్ముతో హెల్మెట్ కొని ఇవ్వడం జరుగుతుందన్నారు. వినూత్న రీతిలో హెల్మెట్ లేని వాహన చోదకులను ఆపి హెల్మెట్ యొక్క విలువను వివరించి వారికి గులాబీ పువ్వు ఇచ్చి హెల్మెట్ లేకపోతే ప్రమాదం జరిగినప్పుడు మీ జీవితం దీని లాగే వాడిపోతుందని అవగాహనా కల్పించడం జరిగిందన్నారు.ఆటో డ్రైవర్స్ ని పిలిచి అధిక లోడ్ తో ఆటోలు తొలితే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.ఆటో డ్రైవర్లు తప్పని సరిగా ఖాకి చొక్కా,ఆటో రికార్డులు తప్పకుండ ఉండాలన్నారు.వీటిలో ఏది లేక పోయిన ఫైన్ వేయడం సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. 24/7 సమయం స్టేషన్ లో పనిచేసే విధంగా వారికి సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు.

కేసులు లేట్ చేయకుండా చార్జి సీట్లు వెంటనే కోర్టులో వేసి స్పీడ్ ట్రైల్ గా చేయడం వలన బాదితుడికి, ఫిర్యాదు దారుడికి త్వరగా న్యాయం జరుగుతుందని వారు అన్నారు. సాండ్, మైన్ అనే దానిపై స్పష్టమైన ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు.మా పై అధికారుల నుండి కొన్ని మాకు ఇంకా సర్కులర్ రావలసినవి ఉన్నాయని అన్నారు.ఇప్పటికే ఎక్కడైతే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందో ఆ ప్రాంతాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేశామని ఎప్పటికప్పుడు మొబైల్ టీంలు తిరుగుతున్నాయని ఏవైనా చట్టపరంగా జరగకపోయినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ తిలక్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకటేశ్వర్లు చిల్లకల్లు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సూర్య శ్రీనివాస్,ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు చిల్లకల్లు స్టేషన్ ఏఎస్ఐలు మంగ్యా నాయక్, శ్రీనివాసరావు స్టేషన్ సిబ్బంది,మహిళా పోలీసులు,హోమ్గార్డులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి

(మొదటిపేజీ తరువాయి)



డివిజన్లో పర్యటించి కెనాల్ రోడ్, గాంధీ బొమ్మ సెంటర్, వించిపేట, నిజాం గేట్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెనాల్ రోడ్లో పైప్లైన్ కోసం తవ్వేసిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి భవాని దీక్షల కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెయిన్ బజార్ వద్ద జరిగే ఎల్.ఎన్.టీ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి కాలేశ్వర రావు మార్కెట్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. 55 వార్డులో జరిగే సిసి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు, క్యూరింగ్ కోసం తీసుకునే చర్యలను పటిష్టంగా ఉండేటట్లు చూసుకొని, నాణ్యత ప్రమా ణాలలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. రోడ్డు వేసేట ప్పుడు ప్రజలకి ఎటువంటి ఇబ్బంది కలకుండా ప్రత్యామ్నాయ మార్గం ఉండేటట్టు చర్యలు తీసుకుంటూ రోడ్లు వేయాలని ఆదేశించారు. తదుపరి నైజం గేట్ వద్ద ఔట్ ఫాల్ డ్రైన్ లో జరిగే డీసిల్టింగ్ పనులను పరిశీలించారు, ఎస్కలేటర్ ను తక్షణమే మరమ్మత్తు చేసి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఉన్నారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరుగుతున్న డీజిల్టింగ్ పనులను పరిశీలించారు, నాలా మాన్ తీస్తున్న డ్రైన్ లను పరిశీలించి అవసరమైన చోట్ల గ్రీటింగ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు జుజ్జూరు రోడ్డు శంకుస్థాపన



**కంచికచర్ల మేజర్ న్యూస్ :** రోడ్ల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. 65 లక్షల ప్రభుత్వ నిధులతో స్థానిక జుజ్జూరు రోడ్డు నిర్మాణ పనులకు సౌమ్య ఎన్డీఏ కూటమినేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పాటుపడాల్సిన మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన పాలనలో దోచుకోవటం దాచుకోవటం తప్ప రాష్ట్ర ప్రజలకుఓరగా పెట్టిందిపెట్టింది ఏమి లేదని దుయ్యబట్టారు. గతం లో నందిగామ నియోజకవర్గాన్ని పరిపాలించిన అన్నదమ్ములు నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్న అని తమ మాటల గారడీలతో నంది గామ నియోజకవర్గ ప్రజలను ఐదేళ్ల పరిపాలనలో పచ్చిగా మోసం చేశారని సౌమ్య ఎద్దేవా చేశారు. గత పాలకుల హయాంలో అన్ని శిలాఫలకాలకు పరిమితమై చేతులు దులుపుకున్నారని ఆమె ఆరోపించారు. ప్రజలు ఈ రోడ్డు నందు నడవలేని పరిస్థితి నెలకొన్నాయని నా దృష్టికి రావడంతోనే ఈరోడ్డు నూతన నిర్మాణానికి తక్షణమే ప్రభుత్వనిధులు తీసుకొచ్చి ఈ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. విజన్ ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ వారు అన్నమాట ప్రకారం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలైన సిక్స్ ప్యాక్ పథకాలను అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు,గుత్త రత్నం, తాడపనేని లక్ష్మణరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకటరావు,నంబూరు నాగేశ్వరరావు, సర్పంచ్ వేల్పులు సునీతమండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్,గూడవల్లి గణేష్,వేమా కిషోర్, పుల్లగూర బాబు,బుడ్డి సూర్య ప్రకాష్,మాజీ ఎంపిటిసి సభ్యులు రొంపిచర్ల శ్యాము,వాసు బఱ్ఱె,నంబూరు దుర్గారావు,జనసేన నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు,మండల సమైక్య అధ్యక్షురాలు నల్లనాగుల అరుణ,మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు, బాణావత్ సుధాకర్,కొండూరు శరత్,బుడ్డి మల్లికార్జునరావు,షేక్ మస్తాన్,పఠాన్ బాజీ ఖాన్,కోపూరు ఫణి నందిగామ నియోజకవర్గ ఐటీడీ ప్రధాన కార్యదర్శి భాగవతుల ప్రదీప్ జూలూరు విశ్వనాథం వల్లెపు శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజా భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం రిమ్మనపూడి గ్రామానికి చెందిన తుమ్మల రాజా మరణించగా ఆయన పార్థివ దేహానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పూలమాల వేసిన వాళ్ళు నటించారు నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో నాలుగు గృహాలు దగ్ధం

**రెండు లక్షలకు పైగా ఆస్తి నష్టం**





**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగు ఇళ్ళు అగ్నికి ఆహుతి అయిన సంఘటన పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో సోమవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం మంటాడ గ్రామపంచాయతీ పరిధిలో కెసిపి కర్మాగారం వెనుక వైపు నివసిస్తున్న కట్ల శేషయ్య, రావూరి చెన్నయ్య, పొట్లూరు లక్ష్మి, కత్తి కళ్యాణిలకు చెందిన గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందిన వెంటనే పామర్రు అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. అయితే అప్పటికే నాలుగు ఇళ్ళు పూర్తిగా అగ్నికి కాలి బూడిదయ్యాయి. దీంతో ఆయా కుటుంబాలు కట్టుబట్టలతో నిలిచారు. సమాచారం అందుకున్న తహసిల్దార్ సంఘటనాస్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి వారికి ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కాగా ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల పైగా ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు తెలిపారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోని యా గాంధీ జయంతి వేడు కలను అవనిగడ్డ లో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపు కున్నారు. సోమవారం సోనియాగాంధీ జన్మది నోత్సవాన్ని పురస్కరిం చుకొని నియోజకవర్గం కోఆర్డినేటర్ అందే శ్రీరామ్మూర్తి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ నియోజకవర్గ పార్టీ కార్యా లయంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సోనియా గాంధీకి ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ నాయకులు,బిసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేవాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం రాజమండ్రిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. ఈ దేవాంగ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యస్వామి, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివ శంకరయ్య, కోశాధికారి కొండపల్లి పరమేశ్వరరావు ఆల్ ఇండియా రివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్ లను అంతర్జాతీయ మానవ హక్కుల రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాధ్ వారిని కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కొత్తగా ఎన్నికైనటువంటి రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో దేవాంగులు అందరూ కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ముందుకు సాగాలని వారు కోరుకున్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో కాకతీయ సిబిఎస్ఈ విద్యార్థులు



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** డిసెంబర్ 7,8వ తేదీల లో విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో సబ్‌– జూనియర్, జూని యర్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ( ఎస్ఎ ఫ్ఐ )సిమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించడం నిర్వహిం చారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు నందిగామ నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొ న్నారు. గ్రూప్ :2 విభాగమున ఎస్.కీర్తన్ కాకతీయ విద్యార్థి ద్వితీయ స్థానం మెడల్స్‌ని గెలుపొందారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు, విజేతగా నిలిచిన విద్యార్థికి, కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్ర నాథ్, భారతి, కాకతీయ డైరెక్టర్ కాపా కార్తికేయ, సుష్మా, ప్రిన్సిపల్ సత్య మూర్తి, ఉపాధ్యాయులు, స్విమ్మింగ్ కోచ్ గోపీచంద్ బహుమతులు గెలిచిన కీర్తన్ కి అభినందనలు తెలియజేశారు.

## శతాధిక వృద్ధుడు మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక మూడవ వార్డుకు చెందిన శతాధిక వృద్ధుడు యసం వీర రాఘవరావు (104) ఆదివారం రాత్రి మృతి చెందారు. అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీర రాఘవయ్య బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు. వారం రోజులు క్రితంవరకు తన పనులు తాను నిర్వహించు కుంటూ జీవనం కొనసాగించాడు. అనారోగ్యం కారణంగా మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 8 గంటల కు తుది శ్వాస విడిచారు భార్య వెంకట సుబ్బమ్మ ఆరు సంవత్సరాల క్రితం చనిపోగా అప్పటినుండి తన పనులు తానే చేసుకుంటూ జీవనం సాగించారు వీర రాఘవరావు కు ఐదుగురు కుమార్తెలు కాగా ఒక కుమారుడు ఉన్నారు వీర రాఘవయ్య భౌతిక కాయానికి పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు.

## నెల రోజుల వ్యవధిలో 89 మహిళా మిస్సింగ్ కేసులను చేధించిన ప్రత్యేక బృందం

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఉన్న మహిళలు / బాలికల మిస్సింగ్ కేసులను త్వరితగ తిన చేదించాలనే సదుద్దేశంతో నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటి వరకు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని మిస్సింగ్ కేసుల గురించి తెలుసు కుని వాటిని పరిష్కరించేందుకు నవంబర్ 10న నగర పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో డి.సి.పి. గౌతమి షాలి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, మహిళా ఎస్సై యు. హైమావతి, సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఈ ప్రత్యేక బృందం వారు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న మిస్సింగ్ కేసులలో ఈ నెల రోజుల వ్యవధిలో లా & ఆర్డర్ పోలీస్ వారి సమన్వయం తో 89 మహిళా మిస్సింగ్ కేసులను చేధించి వారిని వారి వారి కుటుంబ సభ్యులకు అప్ప గించారు. అదే విధంగా మిగిలిన కేసులను కూడా సాంకేతిక, ఆధునిక ఆధారాల సహాయంతో త్వరితగతిన దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## సీనియర్ జర్నలిస్టు, ఎడిటర్ కరీం మృతి



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** పలు దిన,వార,పక్ష, మాసపత్రికల సృష్టికర్త, నిరాంబరుడు, స్వాతంత్ర ఉద్యమయోధులు స్వర్గీయ కాంగ్రెస్ వలి సుపుత్రుడు, ఉభయ తెలుగు రాష్ట్రాలలో సుపరిచితులు సీనియర్ జర్నలిస్టు కరీం ఆదివారం రాత్రి మరణిం చారు. వారి భౌతిక కాయానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, పాత్రికేయులు, ముస్లిం సం ఘాల నాయకులు, ముస్లిం మత గురువులు పాల్గొని సంతాపం తెలియజేశారు. వారి అంత్యక్రి యలు సోమవారం నందిగామ లో విజయ టాకీస్ వద్ద వారి నివాసం నుండి భారీగా ముస్లిం జమాత్ జనాజా నమాజ్ కు బయలుదేరి వెళ్లారు.

## కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా

**17 మందికి గాయాలు**



**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్:** పామర్రు మండలం కురుమద్దాలి ఫ్లైఓ వర్ వద్ద వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడటంతో 17 మం ది కూలీలకు గాయాలయ్యాయి. ఆటో టైర్ పగలడంతో అదుపుతప్పి బోల్తా కొట్టినట్లు స్థానికులు తెలిపారు. మచిలీపట్నం మండలం మల్లవోలు నుంచి కనుమూరుకు వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలు ఆటోలో వెళుతుండగా ఆటో బోల్తా కొట్టింది. ఆటో బోల్తా పడిన సమయంలో అందులోని ప్రయాణి కులు రోడ్డుపై చల్లా చెదురుగా ఆటోలో నుండి పడటంతో చూసినవారికి వాతావరణం భయానకంగా కనిపించింది. అయితే ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం పామర్రు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం కొందరిని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అవినాష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత రవీంద్రకు గాయాలు




**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్:** పామర్రు మండలం, కనుమూరు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కంకి పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిరిమళ్ళ రవీంద్ర గాయప డ్డారు. రవీంద్ర ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన విద్యుత్ స్తంభా న్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. రవీంద్ర స్వల్ప గాయా లతో బయటపడగా కారు పాక్షికంగా ధ్వంసమైంది.



## సీపీ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 65 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 17, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 09, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 03, భూవివాదాలకు సంబంధించినవి 14,, వివిధ మోసాలకు సంబంధించినవి 03,దొంగతనాలకు సంబంధించినవి 03, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 16, మొత్తం 65 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**రెడ్డిగూడెం: డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు సోమవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తహసిల్దార్ గా పనిచేస్తున్న పి వీ ప్రసాద్ రావు ఆర్థిక సహాయంతో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్డి గూడెం ఎస్సై బి మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మీరు కూడా బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయిలోకి వెళ్లి ఇతరులకు మీరు కూడా సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ యాక్ట్ ఎవేర్నెస్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు, పంచాయతీ సెక్రెటరీ ఎస్ రామారావు, ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ సయ్యద్ లాల్ సాహెబ్, ప్రిన్సిపాల్ తబిత, బాలు, హౌస్ మేడం పార్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు కృషి







**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్:** విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం విశేష కృషి సలుపుతోందని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం కృష్ణాపురం శివారు ముసలినాయకుని పాలెం లో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, భౌతిక వనరులు ఏర్పాటు చేసేందుకు నిధులను తమ ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. మనబడి - మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా 12 లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ వెంకటరమణకుమారి, మాజీ ఎంపీపీ,మాజీ జడ్పిటిసి సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, మండల విద్యాశాఖ అధికారి బి, శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫికోల్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల రద్దీ, ట్రాఫిక్ నియంత్రించేందుకు ఏర్పాట్లు







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** నగరములో రోజు రోజుకు పెరుగుతున్న వాహనముల రద్దీ, ట్రాఫిక్ అంతరాయములను అధిగమించుటకు, ఎస్. వి. రాజ శేఖర్ బాబు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ వారి సూచన మేరకు నగర ట్రాఫ్ఫిక్ విహాగము అధికారులు వి.యం.సి., నేషనల్ హైవే అధారిటీ, పంచాయత్ రాజ్ వారి సమన్వయంతో నగరములోని ఈ దిగువున పేర్కొన్న జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించుటకు కొన్ని మార్పులు అనగా ఫ్రీ లెఫ్ట్ సౌలభ్యము, డివైడర్ కటింగ్ ఏర్పాటు, జంక్షన్లలో నిర్మించబడిన గ్రీనరి ఐలాండ్ల నిడివి తగ్గించుట, జంక్షన్లలో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. పోలీసు కమీషనర్ సోమవారం (1) పి.యన్.బి.యస్. ఇన్ గేటు వద్ద రైల్వే బ్రిడ్గి క్రింద వున్నా డ్రైనేజి పై జరుగుతున్న నిర్మాణము (2) కనక దుర్గమ్మ వారధి జంక్షన్ వద్ద బౌద్ధ చక్రము ఐలాండ్ తగ్గించి అంతరాయము లేని ట్రాఫ్ఫిక్ ఏర్పాటుకు (3) స్క్యూ బ్రిడ్జి వద్ద బెంజి సర్కిలు నుండి రామలింగేస్వర్ నగర్ వెళ్ళుటకు డివైడర్ కటింగ్ ప్రతిపాదన (4) బెం జి సర్కిలు వద్ద క్రోతగా ఏర్పాటు చేసిన రెండు ఫ్రీ లెఫ్ట్ లను (5) మహానాడు జంక్షన్ వద్ద గతంలో వున్న ట్రాఫిక్ రద్దీ గమనించి, నూతనముగా ఏర్పాటు చేసిన లయోలా కాలేజి నుండి వచ్చు ఫ్రీ లెఫ్ట్ డైవెర్షన్ డెంటల్ కాలేజి, రామవరప్పాడు నుండి వచ్చు సర్వీసు రోడ్డు ఫ్రీ లెఫ్ట్ డైవెర్షన్ మహానాడు రోడ్డు వైపుకు (6) రామవరప్పాడు వద్ద జరుగు తున్న రోడ్డు ప్రమాదములు నివారించుటకు మాహానాడు వైపు వున్నా డివైడర్ పొడవు తగ్గించిన ప్రదేశం (7) టంకశాల కట్టింగ్ వద్ద శ్రీ శక్తి కళ్యాణమండపము వద్ద ప్రస్తుతము వున్నా కానూరు రోడ్డు నిర్మాణం ప్రతిపాదన (8) ఎనికెపాడు 100 అడుగుల రోడ్డు జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించుటకు, పావని కట్టింగ్ వద్ద ఏర్పాటు చేసిన సైనేజి (తాడిగడప, పోరంకి వెళ్ళు మార్గము) ని, (9) పంటకాలువ రోడ్డు, కానూరు నుండి వి.ఆర్. సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజి నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డునకు కలిసీ నూతనముగా ఇటీవల ప్రారంభించిన ఫ్లైఓవర్ ప్రదేశములను, నేతాజీ, రమేష్ హాస్పిటల్, మహానాడు జంక్షన్ల వద్ద ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం, ఐ.టి.యం.యస్ సిగ్నల్స్ స్వయంగా ట్రాఫ్ఫిక్ అధికారులతో కలిసి పరిసీలించి తగు సూచనలు చేశారు. ఈ ట్రాఫిక్ జంక్షన్ల సందర్శన కార్యక్రమములో పోలీసు కమీషనర్ తో పాటు, ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి., ఏ.వి.యల్.ప్రసన్న కుమారు, ట్రాఫిక్ సి.ఐలు, యస్.ఐ.లు, పాల్గొన్నారు.

# మీ కోసంలో అందిన ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలి



### జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టమ్) మీ కోసం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి విచ్చేశారు.ఎస్పీ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను నిశితంగా వినిపించారు. సంబంధిత పోలీసు అధికారులకు సదరు పిటిషన్స్ బదిలీ చేసి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా పని చేయాలని స్పష్టం చేశారు.ఈ రోజు నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, ఆన్లైన్ మోసాలు, ఉద్యోగాల పేరుతో జరిగిన మోసాలు, సివిల్ తగాదాలు వంటి వివిధ అంశాలపై మొత్తం 27 పిటీషన్లు స్వీకరించారు. ఈ పిటీషన్లను వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో భాగంగా, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారం ద్వారా పోలీసులు తమ సేవా దృక్పథాన్ని మరింత మెరుగుపరచాలని, ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యేలా "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు.

# లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన ఉండాలి

### జిల్లా కలక్టర్ డీకే బాలాజీ.



మచిలీపట్నం మేజర్ న్యూస్ : పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టం 2013- నివారణ, నిషేధము,, పరిహారం లకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, కర్మాగారాలలో, స్వయం ఉపాధి ప్రదేశాలలో భౌతికంగా శరీరాన్ని తాకటం,దృశ్య మాధ్యమాల ద్వారా లైంగికంగా వేధించటం, శృంగారపరమైన సంభాషణ జరపటం చట్టరీత్యా నేరమని దీనిపై ప్రతి మహిళ అవగాహన పెంచుకొని టోల్ ఫ్రీ నెంబర్ 181 కు కాల్ చేయడం ద్వారా చట్టపరంగా రక్షణ పొందవచ్చు అని సూచించారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి సువర్ణ మాట్లాడుతూపనిచేసే చోట మహిళలను చులకనగా మాట్లాడటం, వారి వ్యక్తిగత విషయాలపై చర్చించటం వంటివి జరుగుతున్నాయని, వీటిని నిరోధించడానికి చట్టం వచ్చిందని దీని కొరకు కమిటీలు నియమించడం జరిగిందని, ప్రతి కమిటీలో ఒక చైర్ పర్సన్, ముగ్గురు సభ్యులు ఉంటారని, ఎవరికైనా ఏదైనా అవమానం జరిగితే ఈ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, ప్రతి మహిళ ధైర్యంగా 181,112,లకు కాల్ చేయవచ్చని, చిన్నపిల్లలు అయితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు కాల్ చేయవచ్చు అన్నారు.

# మాలల మహా గర్జనను విజయవంతం చేయాలని తీర్మానం



**అవనిగడ్డ. మేజర్ న్యూస్ :** ఈనెల 15న గుంటూరులో జరిగే మాలల మహా గర్జన సభను విజయవంతం చేయాలని కొత్తపేట గ్రామస్తులు తీర్మానం చేసుకున్నారు. పంచాయతీ పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలకు మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని గ్రామస్తులందరు తీర్మానం చేసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ తమ కులాల మధ్య విభజన తెస్తుందని అది రాజ్యాంగ వ్యతిరేక మన్నారు, దీనికి తోడు క్రిమిలేయర్ అమలు అన్ని వర్గాలకు తీవ్ర ప్రమాదం అని అది మాదిగ సోదరులే గమనించ కోవాలని అన్నారు, బావ సారూప్యత లేని ఉద్యమాల వల్ల క్రిమి లేయర్ లాంటి ప్రమాదాలు పొంచి ఉంటాయని విశ్లేషించారు ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్, జై భీమ్ భారత నియోజకవర్గ పార్టీ నేత సముద్రాల అంబేద్కర్, నీల మనోహర్ లు పాల్గొని ప్రసంగించారు. కొత్తపేట గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, పలువురు మహిళలు సైతం సమావేశంలో పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక మెడికల్ క్యాంపు



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** పట్టణములోని దేవినేని వెంకట రమణ ఏరియా హాస్పిటల్‌లో ప్రతి నెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీల కొరకు ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమములో భాగముగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారము అందచేయుటలో ఇ.వి.రమణ బాబు, కమీషనర్, నందిగామ పురపాలకసంఘం వారు స్వచ్ఛంధముగా పౌష్టికాహారమునకు సంభంధించిన ఆహార పదార్ధములు, బోజన సదుపాయములు కల్పించియున్నందున వారికి మా హాస్పిటల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పట్టణములోని అధికారులందరూ కూడా మాకు సహాయ సహకరములు అందించడానికి ముందుకొస్తున్నారు. నాకు హాస్పిటల్ ఛైర్మన్ గా బాధ్యతలు ఇచ్చినందుకు స్థానిక శాసనసభ్యురాలైన తంగిరాల సౌమ్యకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో కూడా హాస్పిటల్ కు సంభంధించిన సేవలు విస్తృతముగా ప్రజలకు అందిస్తామని ఇందుకొరకు ప్రభుత్వ అధికారులందరితో సమన్వయము చేసుకొంటామని అన్నారు.ఈ కార్యక్రమములో హాస్పిటల్ సూపరింటెండెంట్, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త సాంబశివ రావు కు టీడీపీ నాయకుల పరామర్శ



**చందర్లపాడు, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు చందర్లపాడు మండలపార్టీ మాజీ అధ్యక్షులు కొత్త వెంకట సాంబశివరావు ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పరామర్శించారు. గత కొంత కాలంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సాంబశివరావు ని సోమవారం నాడు వెలదికొత్తపాలెం గ్రామంలో వారి స్వగృహంలో స్థానిక ఎమ్మెల్యే, విప్ తంగిరాల సౌమ్య గ్రామ, మండల పార్టీ నేతలతో కలసి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరితగతిన కోలుకొని తిరిగి యధావిధిగా కార్యక్రమాలలో పాల్గొంటారని మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోట వీరబాబు, మేకల సుధాకర్, వా సిరెడ్డి ప్రసాద్, ఉన్నం నరసింహారావు, బొందల రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## సమాఖ్య ఆత్మీయ అభినందన సభలో విప్ సౌమ్య

**చందర్లపాడు, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎన్నికైనటువంటి కందుల కల్పన ఆత్మీయ అభినందన సభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభ కు ముఖ్యఅతిథిగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొని ఎన్నికైనటువంటి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కల్పన సేవలను అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోట వీరబాబు, మేకల సుధాకర్, వాసిరెడ్డి ప్రసాద్, ఉన్నం నరసింహారావు, బొందల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ నిధి విరాళాల ప్రారంభోత్సవం



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ లోని ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో సోమవారం సైనిక సంక్షేమం కోసం తన వంతు సహాయంగా విరాళం ఇచ్చి సైనిక సంక్షేమ నిధి ని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ నాయకులు, మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చైర్మన్ సోనియాగాంధీ 78వ పుట్టిన రోజు వేడుకలు సోమవారం నందిగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ ఇన్ చార్జ్ మందా వజ్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపోగు నాగేశ్వరరావు, గోపు నరేంద్ర, గింజుపల్లి అనిల్, పల్లా అంతయ్య,కొఠారి రవి, వేల్పుల శ్రీహరి, సూదుల పూర్ణచంద్రరావు, నరిసెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యాన్ని గిట్టుబాటు ధరకే అమ్ముకోండి

### ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** రైతులు తాము పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన పమిడిముక్కల మండలం కృష్ణాపురం గ్రామ శివారు ముదిరాజ్ పాలెం వద్ద మిషన్ ద్వారా వరి కోత కోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వానికి అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకు రావలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, దాలిపర్తి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోండి



**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన గ్రామ సభలను సద్వినియోగపరచుకుని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ అధికారి బిఎస్ హైలా షారోన్ పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం గోపువాని పాలెం గ్రామంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను 45 రోజుల్లో తమ శాఖ పరిధిలో అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. ప్రజలు కూడా తమ సమస్యలను పూర్తి ఆధారాలతో దరఖాస్తు రూపంలో తమకు అందించాలని ఆమె కోరారు. గ్రామ సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తహసీల్దార్ కె.నవీన్ కుమార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామసభలో వివిధ రకాల సేవలకు సంబంధించి 15, గ్రీవన్స్‌కు రెండు అర్జీలు అందించారు.

## అనధికార ప్లాట్లకు రెగ్యులరైజేషన్ అవకాశం

### కమిషనర్ రమణ బాబు



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో ఉన్నటువంటి అనధికార ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయుటకు గవర్నమెంట్ వారు 05/12/2024 తేదీన మెమో నెంబర్ వైడ్ 1426943/ ఎం 2/2023 ది.05.12.2024 ఎల్ఆర్ఎస్ -2020/ క్రింద అనధికారిక ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయుటకు పెండింగ్ లో ఉన్న అప్లికేషన్లు ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రేగ్యులైజేషన్ స్కీం) ద్వారా నందిగామ పురపాలక సంఘ ప్రజలకు ఈ విషయం తెలియజేస్తూ అనధికారక ప్లాట్లు రెగ్యులరైజేషన్ చేసుకొనుటకు గవర్నమెంట్ వారు ఆరు నెలల గడువు ఇచ్చినందున నందిగామ పురపాలక ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అనధికార ప్లాటులను క్రమబద్దీకరణ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబు తెలిపారు.అనధికారిక లేవట్లలో ఏవిధమైనటువంటి కట్టడములు నిబంధనలను అనుసరించి అనుమతించబడవు. కావున గవర్నమెంట్ వారు ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అనధికారక ప్లాట్లు రెగ్యులరైజ్ (క్రమబద్దీకరణ) చేసుకొనగలరని విజ్ఞప్తి చేశారు.

## సుబ్బారావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాస్



**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న పామర్రు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపాటి సుబ్బారావును మాజీ ఎమ్మెల్యే డివై దాసు సోమవారం పరామర్శించారు. చికిత్స వివరాలు, ఆయన ఆరోగ్య పరిస్థితిని ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సకాలంలో పరిష్కరించాలి



**మచిలీపట్నం: మేజర్ న్యూస్ :** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా భావించి సకాలంలో పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశపు మందిరంలో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇన్చార్జి డిఆర్ఓ కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, అదనపు ఎస్పీ వీవీ నాయుడు, బందరు ఆర్డిఓ కే.స్వాతిలతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల వివరాలను అడిగి తెలుసుకుని వీలైనంత త్వరగా వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు.తన ధాన్యంతో పాటు తన కుమారుడికి చెందిన ధాన్యం మొత్తం 477 బస్తాలు మిల్లుకు వెళ్లకుండా కళ్లం వద్దే ఉండిపోయాయని, దీనిపై అధికారులెవరూ పట్టించుకోవడంలేదని, ప్రస్తుత వాతావరణ మార్పులతో ఎంతో ఆందోళన చెందుతున్నానని, ధాన్యం మిల్లుకు చేరే విధంగా సహాయం చేయాలని ఉయ్యూరు మండలం రొయ్యూరుకు చెందిన లుక్కా ఓంకారం కలెక్టర్కు అర్జీ ద్వారా విన్నవించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ధాన్యం తరలింపుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్కు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో అప్పటికప్పుడు ఫోన్ ద్వారా మాట్లాడి ధాన్యం తరలింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తన కొడుకు మల్లా కొండ పుట్టుకతో పూర్తి దివ్యాంగుడని, ఒకరి సహాయం లేకుండా తన పనులు ఏవీ చేసుకోలేడని వివరిస్తూ ప్రస్తుతం రూ.6వేల పింఛను పొందుతున్నాడని, రూ.15 వేల పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఇటీవల తన భర్త క్యాన్సర్ వ్యాధితో మరణించాడని, తనకు మరో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, తన కొడుకు పరిస్థితి వల్ల ఎక్కడికీ వెళ్లి పనిచేసుకోలేని పరిస్థితి తనదని, తమపైన దయ చూపి కుమారుడికి పింఛను మంజూరు చేయాలని పెడన మండలం, పెడన పట్టణం పదవ వార్డుకు చెందిన మల్లా శాంతి అర్జీ సమర్పించారు. మా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, మురుగు కాలువలు నిర్మించాలని గతంలో మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని, ఈ సమస్యతో కాలనీవాసులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని తాడిగడప తులసి నగర్ కు చెందిన డి నాగేశ్వరరావు అర్జీ ఇచ్చారు. మరణించిన వారిని ఖననం చేయుటకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ అభ్యర్థనను పరిశీలించి స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామస్తులు కలెక్టర్కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## బీజామృతం తయారీ పై అవగాహన

**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రాంగణంలో కేవీకే సమన్వయ కర్త డా. సుధారాణి అధ్యక్షతన బీజామృతం తయారీ విధానంలో నైపుణ్యత పై సోమవారం అవగాహన కల్పించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో భాగంగా బీజామృతం తయారీ విధానాన్ని నైపుణ్యత ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన తెలియజేశారు. ఈ బీజామృతం వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో విత్తన శుద్ధికి, కూరగాయ మొక్కల నారు శుద్ధికి వినియోగించుకోవచ్చుని తద్వారా చీడ పీడలు నుండి పంటకు రక్షణ కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డా.వెంకటలక్ష్మి, డా.నవీన్, యశ్వంత్, కృష్ణవేణి, ఐసిఆర్‌పి యూనిట్ ఇన్చార్జి నాగరాజు, ఐసిఆర్‌పిలు శ్రీను, రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసిన వారికి ప్రతిఫలం తప్పక వస్తుంది



**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గౌడ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తి సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ ఆశీస్సులు అందుకున్నారు. ఉయ్యూరులోని రాజేంద్రప్రసాద్ గృహంలో గురుమూర్తి ని సన్మానించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజకీయంగా నైనా, వ్యాపారంలోనైనా సరే నియమ నిబద్ధతతో, కృషి పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ప్రతిఫలం తనంతట అదే వస్తుందని, గురుమూర్తి గత 25 సంవత్సరాలుగా తనతో కలిసి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ద్వారా ఎన్నో ఉద్యమాల్లో, పోరాటాల్లో పాల్గొన్నాడని, ఈరోజు ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన గురుమూర్తికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజమతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, కౌన్సిలర్ పల్యాల శ్రీను, జనసేన నేత గిరిడి వెంకటేష్, వల్లూరి కిరణ్, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు కదలి గోపాలరావు, బొడ్డపాడు సర్పంచ్ శివశంకరరావు, బూరెల నరేష్, జగరోతు లక్ష్మణ, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి రెండు మకర తోరణాలు బహుకరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వేకనూరు గ్రామంలో కొలువై ఉన్న ఉషా పద్మినీ సమేత సూర్య నారాయణ స్వామి వారికి సో మ వారం రెండు మకర తోరణాలను బహుకరించారు. మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామానికి చెందిన యక్కటి వేణు గోపాలకృష్ణ,ఉదయలక్ష్మి దంపతులు 72 వేల రూపాయల విలువ కలిగిన రెండు మకర తోరణాలను ఉషా, పద్మిని అమ్మవార్లకు బహుకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు దివి నరసింహమూర్తి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి మకర తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తుంగల వీర వసంతరావు దంపతులు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## బాపులపాడు సిఎస్ఐ సీయోను దేవాలయం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** బాపులపాడు గ్రామంలోని సిఎస్ఐ సీయోను దేవాలయం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను కృష్ణా, గోదావరి అధ్యక్ష కండ పీఠాధిపతులు, బిషప్ తండ్రి ది రైట్ రెవరెండ్ డాక్టర్ తంటే పూడి జార్జ్ కొర్నియర్స్, కృష్ణ, గోదావరి అధ్యక్షఖండ స్త్రీల మైత్రి అధ్యక్షురాలు రెవరెండ్ దాసరి జాషువా కుమారి చేతుల మీదగా, బాపులపాడు సిఎస్ఐ సీయోను దేవాలయం సెక్రటరీ దయాల అజయ్ నాయుడు అధ్యక్షతన విజయవాడలోని బిషప్ అజరయ్య గ్రౌండ్స్‌లో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిషప్ తండ్రి ది రైటర్ తంటేపూడి జార్జ్ కోర్నియర్స్ బాపులపాడు గ్రామ సిఎస్ఐ సీయోను దేవాలయం అభివృద్ధి విషయమై అదేవిధంగా జరగనున్న క్యారల్స్, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల గురించి చర్చి ప్యారిస్ కమిటీ సభ్యులతో, స్త్రీల మైత్రి సభ్యులతో, సంఘ పెద్దలతో సంభాషించడం జరిగింది. ఈ సందర్భంగా బిషప్ తండ్రి తంటే పూడి జార్జ్ కొర్నెలియస్ మాట్లాడుతూ బాపులపాడు గ్రామంలోని సిఎస్ఐ సీయోను దేవాలయం ఎంతో అందంగా ఉందని ప్యారిస్ మెంబర్స్, స్త్రీల మైత్రి సభ్యులు సంఘస్తులు ఒక మాట మీద ఉంటూ సంఘ అభివృద్ధి కోసం చేసినటువంటి కృషి ఎంతో గొప్పదని ప్రభువు ప్రతి కుటుంబాన్ని ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. బాపులపాడు సిఎస్ఐ సీయోను దేవాలయం అభివృద్ధి విషయంలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. 2025 బాపులపాడు సిఎస్ఐ సీయోను దేవాలయం క్యాలెండర్ ఎంతో అందంగా ఉందని మంచి వాక్యాలతో విశ్వాసులను బలపరిచే విధంగా క్యాలెండర్ ను సిద్ధం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి దుద్దే అనిల్ కుమార్, ప్యారిస్ సెక్రటరీ దయా ల అజయ్ నాయుడు, ప్యారిస్ నెంబర్స్ దగాని అజయ్ బాబు, దయాల షాలోమితి, ఇంటి హెప్సిబా, కలపర్తి ఎస్తేరు రాణి, స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ ఉప్పులేటి మనోహర ఝాన్సీ, వైస్ ప్రెసిడెంట్ బొడ్డు విజయ్ ఝాన్సీ, సభ్యులు దయాల వసంత, దయాల సుజ్ఞాని, కంభం అమ్మాజీ, దయాల శ్రీనిసరావు, దాసరి బెంజర్జీ, దయాల ప్రభాకర్, కొమరవల్లి కిరణ్ మూర్తి, రెమల్లె పాల్ జీవ రత్నం, బండి దేవా కుమార్, దయాల రాజంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఏసుక్రీస్తు బోధనను ప్రతి ఒక్కరు అనుసరించాలని సూర్యపేటకు చెందిన బ్రదర్ సెల్వీ అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల గ్రామంలోని గిల్గాలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు దైవజనురాలు కావూరి దేవమణి ధనరాజు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. బ్రదర్ సెల్వీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని పరలోకానికి చేర్చడానికి ఏసుక్రీస్తు భూలోకంలో జన్మించి మరణించి తిరిగి లేచాడని, ఆయన బోధనలు 'ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. అనంతరం దైవజనులు క్యాండిల్ సర్వీస్ చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్ కావూరి నవీన్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆలపించిన క్రిస్మస్, క్రైస్తవ అధ్యాత్మిక గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కె.దైవ ప్రకాష్ బాబు, దానియేలు రాజు, సతీష్ పాల్, గొర్రెపాటి రంగారావు, చంటిబాబు, సురేష్, మేరిమ్మ, రాణిమ్మ, ప్రమీలమ్మ, జమున, రమ్య సుకీర్తి, హనోక్, పలువురు పాస్టర్లు, ఘంటసాల, తాడేపల్లి, తెలుగురావుపాలెం, శ్రీకాకుళం, పరిసర ప్రాంతాల చర్చిల నుంచి విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 13న అరుణాచలం ప్రత్యేక ఆర్టీసీ సర్వీస్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి ప్రతి నెల పౌర్ణమి పౌర్ణమి అరుణాచలేశ్వ రుని దర్శించుకుని గిరి ప్రదక్షిణ చేయడానికి అనువుగా ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల ఆదరణతో ప్రతినెల పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షిణ నిమిత్తం ఒక ప్రత్యేక సర్వీసును నడుపుతున్నామన్నారు. ఈనెల 13వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు అవనిగడ్డ బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి రేపల్లె బాపట్ల చీరాల కాణిపాకం అర్ధవీడు సిరిపురం మీదగా అరుణాచలం చేరుకొని 14వ తేదీ శనివారం పౌర్ణమి సందర్భంగా దైవ దర్శనం, గిరి ప్రదక్షణ చేసుకొని తిరుగు ప్రయాణంలో కంచి, విష్ణు కంచి, కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి తిరుత్తిని, శ్రీకాళహస్తి దర్శించుకుని 16వ తేదీ సోమవారం ఉదయం అవనిగడ్డ చేరుకుంటుందని వివరించారు. ఈ సర్వీస్ కు రిజర్వేషన్స్ సౌకర్యం కలదని, టిక్కెట్లు ఆన్లైన్ లో గాని ఏ టి బి ఏజెంట్లు వద్ద గాని రిజర్వేషన్ కౌంటర్ వద్ద గాని పొందవచ్చన్నారు.సర్వీస్ కు రానుపోను చార్జి మూడు వేల రూపాయలు మాత్రమేనని మరిన్ని వివరాలకు 7036335079 గాని 99592254666 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# 15న హలో మాల - ఛలో గుంటూరు




**విజయవాడ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 15న గుంటూరు నల్లపాడులో జరగనున్న మాలల మహా గర్జన సభకు ఇతర రాష్ట్రాల నుండి మాలలు తరలి వస్తున్నారని అఖిల భారత మాలల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ అన్నారు. సోమవారం గాంధీనగర్ లోని ఐలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప్పులేటి దేవి ప్రసాద్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ జడ్జిమెంట్లో సంపూర్ణమైన పరిజ్ఞానం లేదని, ఇది కులాలని విభజిస్తుందన్నారు. 1100 కులాలను వర్గీకరణ చేస్తుందని, దాదాపు 22 రాష్ట్రాలు ఈ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నాయ్, కేవలం తెలుగు రాష్ట్రాలు అంగీకారంగా ఉన్నాయని, రాజ్యాంగాన్ని ఈ విషయంలో ముట్టుకోవద్దన్నారు. కులాల వెనకబాటు, అభివృద్ధి కోసం సుప్రీమ్ కోర్టు వ్యాఖ్యలకు డేటా ఉందా, ఈ జడ్జిమెంట్ పై ఫుల్ బెంచ్ ఏర్పాటు చేయాలని, ఆర్ ఆర్ మిశ్రా కమిషన్ వేయాగా వారు ఇప్పటి వరకూ ఎవరిని కలవలేదని, అందరినీ కలసి నిర్ణయం తీసుకోవాలన్నారు. మందా క్రిష్ణ మాదిగ చెప్పినట్టు చేస్తాం అంటే మేము ఒప్పుకోమని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసేది తప్పని, ఆర్ ఆర్ మిశ్రా కమిషన్ రద్దు చేయాలని, ముందుగా జనగణన చేయాలని, తమ యొక్క రాజకీయ ప్రయోజనాలకోసం మాదిగలపై ప్రేమ చూపించి రాజ్యాంగాన్ని టచ్ చేయవద్దని ఈ సందర్భంగా ప్రసాద్ సూచించారు. ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం నుండి 25 శాతానికి పెంచండి, వర్గీకరణకు స్వస్తి చెప్పండి, క్రీమిలేయర్ స్వస్తి చెప్పండి, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పెంచండి, మాకే ఖర్చు పెట్టండి, కార్పొరేషన్, సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయండి, వర్గీకరణపై ముందుకు వెళితే ఉద్యమం చేస్తాం, న్యాయ పోరాటం చేస్తాం అని అన్నారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్న దళిత కులాలు సుమారు 40 కోట్లు మంది ఒకటైతే మత తత్వ బీజేపీ కొట్టుకుపోతుంది అని సుప్రీమ్ కోర్టు ద్వారా ఈ తీర్పు ఇప్పించారన్నారు. ఏపీలో ఉన్న టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీలు, చంద్రబాబు నాయుడు అధికార దాహానికి దళితులు అన్యాయం అయిపోతారన్నారు. డిసెంబర్ 15 న సభ మాలలది మాత్రమే కాదని, దళితులది, జాతి మొత్తం ఏకం అయ్యి చంద్రబాబు నాయుడు గుండెల్లో రైళ్లు పరిగెత్తాలన్నారు. మీరు వర్గీకరణ మొదలుపెడితే 2029లో రాష్ట్రం వదిలి పారిపోయే దాకా తరిమికొడతామని, దమ్ముంటే విభజన చేయాలని చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులకు ఛాలెంజ్ చేస్తున్నామన్నారు. జగన్ మోహన్ రెడ్డి గోడ మీద పిల్లిగా ఉంటున్నారని, తనకు అధికారం వచ్చిందంటే దళితుల ఓట్లే ఎక్కువ, ఈ సభను విజయవంతం చేయాలని, వర్గీకరణలో వేలు పెడితే 2029లో టీడీపీ భూ స్థాపితం అవుతుందని, లోకేష్, పవన్ కళ్యాణ్ కూడా దీని ప్రత్యామ్నాయం ఫేస్ చేస్తారన్నారు. 2024 లో వైసీపీ 11 సీట్లు కాస్తా 2029లో 09 సీట్లు మీకు వస్తాయని, క్వాంటిఫెయిడ్ డేటా, ఇంపేరికల్ డేటా ఉండాలని, 2027 లో జమిలి ఎన్నికలు వస్తాయి అప్పటి వరకూ వర్గీకరణ జరగనివ్వమని, 2027లో దెబ్బ చూపిస్తామని, ప్రభుత్వం గనుక మా సభను అడ్డుకుంటే మా సభ చంద్రబాబు నాయుడు ఇంటి ముందు జరుగుతుందన్నారు. సెక్రటేరియట్ ముట్టడి చేస్తాం, హోం మంత్రి, పవన్ కళ్యాణ్ ఇళ్లను ముట్టడిస్తామని, పై పర్యావసానాలకు ప్రభుత్వమే భాధ్యత వహించాలన్నారు. అనంతరం మాలల మహా గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ మేజర్ న్యూస్:** రానున్న క్రిస్టమస్ సందర్భంగా మొగల్రాజపురంలోని ఫాతిమా దేవాలయం ఆర్ సి యమ్ చర్చ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఫాథర్ యమ్.ప్రకాష్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఫాథర్ యమ్.ప్రకాష్ మాట్లాడుతూ.. పండుగల యొక్క గొప్పతనాన్ని తెలియచెప్పాలనే ఉద్దేశంతో సెమి క్రిస్మస్ అన్నారు. ఈ చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతో అలరించాయని చిన్నారులను అభినందించారు. వివిధ వేషధారణలో చిన్నారులు ముచ్చట గొలిపేలా ఉన్నారని కొనియాడారు,వివిధ వేషధారణలతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సెమీ క్రిస్టమస్ కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా పిల్లల్లో ఐకమత్యం, మతసామరస్యం ఏర్పడుతుందన్నారు, ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి, దేవాలయం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ టేకులమ్మ, ఫ్రాన్సిస్, సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జ్ రాజ్ కుమార్, సంఘ పెద్దలు, మరియ దళ సభ్యులు, పాల్గొన్నారు.

## మహిళ గర్భసంచిలో శిశువు ఆకారంలో కణితి విజయవంతంగా తొలగించిన డాక్టర్ నల్లపనేని కీర్తి



**చల్లపల్లి, మేజర్ న్యూస్:** మహిళ గర్భసంచిలో శిశువు ఆకారంలో పెరిగిన రెండు కిలోల కణితిని చల్లపల్లి కీర్తి హాస్పటల్ వైద్యురాలు డాక్టర్ నల్లపనేని కీర్తి శస్త్రచికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామానికి చెందిన పరుచూరి షాలినికి స్కానింగ్ చేయగా గర్భసంచిలో గడ్డ ఉన్నట్లు నిర్ధారణ అవటంతో శస్త్రచికిత్స చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ కేశవకృష్ణ, డాక్టర్ కృష్ణ, డాక్టర్ భవానీప్రసాద్ సహకారంతో ఆపరేషన్ చేసి మహిళ గర్భసంచిలో కణితిని డాక్టర్ కీర్తి విజయవంతంగా బయటకు తీశారు. ఆపరేషన్ చేయించుకున్న మహిళ ఆరోగ్యంగా ఉండటంతో హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్ కీర్తి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 9అర్జీలు

**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ ప్రజల నుంచి అర్జీలు తీసుకొనియున్నారు. ఈ కార్యక్రమం లో మొత్తం 9 అర్జీలు వచ్చినవి అని తెలియజేశారు. రెవిన్యూ డిపార్ట్మెంట్- 6,మున్సిపల్ డిపార్ట్మెంట్ -1,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ -1,పంచాయతీ రాజ్ - 1 సదరు అర్జీలను సంబంధిత అధికారులతో మాట్లాడి సకాలంలో పరిష్కరించేవిధముగా చూడాలి అని ఆర్డీవో తెలియజేశారు.

## సూచిక బోర్డుల గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాల దూరాలను తెలిపే సూచిక బోర్డుల గోడ పత్రికను సోమవారం నగరంలో కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆవిష్కరించారు. జిల్లాలోని ముఖ్య పర్యాటక ప్రదేశాలు మంగినపూడి బీచ్, హంసలదీవి, మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం, కూచిపూడి నృత్య కళాశాల, పెడన కలంకారి తదితర ప్రదేశాల దూరాలను తెలిపే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ బోర్డులు జిల్లా సరిహద్దు ప్రాంతం కామయ్యతోపు నుంచి ప్రారంభమవు తాయని, దీనితో పాటు పెనమలూరు సెంటర్, గోసాల, కంకిపాడు టోల్గేట్, ఉయ్యూరు, పామర్రు, కూచిపూడి, మోపిదేవి, అవనిగడ్డ, మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిలోని 216 వంతెన కింద (అండర్ బ్రిడ్జ్), మూడు స్తంభాల సెంటర్, తాళ్లపాలెం సెంటర్లలో పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇన్చార్జి డిఆర్ఓ కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే.స్వాతి, పర్యాటక శాఖ జిల్లా అధికారి జి. రామలక్ష్మణరావు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ దావజీగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి విద్యానగర్ ఫీడర్ ఈ రోజు ఉదయం 09 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు పామర్తి నగర్, విద్యానగర్, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, శ్రీనగర్ కాలనీ మొత్తం ఏరియా, మల్లికార్జున స్కూల్ రోడ్డు, సుబ్బారావు నగర్, బుద్ధవరం రోడ్డు, గౌడ పేట ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం మచిలీపట్నం మండలం, మేకావాని పాలెం పంచాయితీలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష్యులు కుంచె దుర్గా ప్రసాద్,క్లస్టర్ ఇన్చార్జి తలారి సోమ శేఖర్, పార్టీ ఇంచార్జి వాలిశెట్టి తిరుమల రావు,డిప్యూటీ తహశీల్దార్ సత్య,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ల అధ్యక్షతన 2వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు 6-12-2024 వ తేది నుండి 8-01-2025 వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును. సదస్సులో భూమి కొనుగోలు, దాన విక్రయము, భాగ పంపిణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకొనుట కొరకు,పట్టాదారుడు మరణించిన ఎడల వారి వారసులు రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట కొరకు,వారసత్వపు ఆస్తిని భాగ పరిష్కారము ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవిన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట కొరకు, రెవిన్యూ రికార్డులలో పట్టాదారు పేరు తప్పులు ఉన్న ఎడల సరి చేసుకొనుటకు, పట్టా భూములు సెక్షన్ 22ఎ నిషేధిత భూముల జాబితాలో ఉన్నచో వాటిని తొల



గించుట కొరకు,సర్వే నెంబరు, సబ్ డివిజన్లో తప్పులు ఉన్నచో వాటి సవరణ కొరకు, పట్టా భూములు ఇనాం భూమిగా నమోదు అయినచో సవరణ కొరకు, జాయింట్ ఎల్పిఎం విభజన విస్తీర్ణములో వ్యత్యాసము ఉన్న ఎడల సవరణ కొరకు,గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించుట కొరకు,నీటి తీరువా డిమాండు సరిచేసుకొనుటకు, చెల్లించుటకు,రెవెన్యూ శాఖకు సంబంధించి జి ఎస్ డబ్ల్యూ ఎస్ లో గల 100 రకాల పౌర సేవలను ఉచితంగా వినియోగించు కొనుట తదితర సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నల పాండురంగా రావు, కూనపరెడ్డి బాబు, సూర్యనారాయణ, ప్రసాద్, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భారతదేశపు ఫాస్టెస్ట్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 డిసెంబర్ 11 నుంచి విక్రయం



**గుంటూరు, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** భారతదేశపు అత్యంత ఫాస్టెస్ట్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 డిసెంబర్ 11వ తేదీ నుంచి అందుబాటులో కలదు. ఈ ఫ్లాగ్‌షిప్ పరికరం సాటిలేని పనితీరు, అత్యాధునిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్‌తో ఉంటుంది. ఐక్యూ ధర 12జీబీ+256 జీబీ వేరియంట్ రూ. 54,999 (సమర్థవంతమైన ధర 51,999), 16జీబీ+512జీబీ వేరియంట్ రూ. 59,999 (సమర్థవంతమైన ధర 56,999).లో ఉంది. ఇది రెండు రంగులలో అందుబాటులో ఉంటుంది. లెజెండ్, నార్డో గ్రే రంగులలో కలదు. హెడీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డలపై రూ. 3,000 ఫ్లాట్ తగ్గింపుతో సహా లాంచ్ ఆఫర్‌ల నుంచి కస్టమర్‌లు ప్రయోజనం పొందవచ్చు. వినియోగదారులు నాన్ వివో, ఐక్యూ పరికరాల కోసం రూ.3,000, వివో, ఐక్యూ పరికరాల కోసం రూ.5,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌ను కూడా పొందవచ్చు. నో-కాస్ట్ ఈఎంఐ, 9 నెలల వరకు అందుబాటులో ఉంటుంది. ఐక్యూ 13 వివో ప్రత్యేక దుకాణాలు, ఐక్యూ ఈ-స్టోర్, అమెజాన్. ఇన్లో అందుబాటులో ఉంటుంది. వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లు, ఇతర మెయిన్‌లైన్ స్టోర్‌లలో దాని లభ్యతతో, ఈ విస్తరణ ఐక్యూ పరికరాలను ప్రత్యక్షంగా అనుభవించే, కొనుగోలు చేసే సౌలభ్యాన్ని నిర్ధారిస్తుంది. ఐక్యూ 13 అత్యాధునికమైన క్వాల్కమ్ స్నాపడ్రాగన్ 8 ఎలైట్ చిప్‌సెట్‌తో అమర్చబడి ఉంది. ఇది అసాధారణమైన స్కోర్‌ను 3 మిలియన్లకు మించి అందజేస్తుంది. ఈ శక్తివంతమైన పనితీరును మెరుగుపరచడం ఐక్యూ సూపర్‌కంప్యూటింగ్ చిప్ క్యూ2, ఇది విజువల్ ఎక్సలెన్స్ కోసం కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడానికి 2కే సూపర్ రిజల్యూషన్, 144 ఎఫ్పీఎస్ గేమ్ ఫ్రేమ్ ఇంటర్‌పోలేషన్‌ను అనుసంధానిస్తుంది. ఇది ప్రపంచంలోని మొట్టమొదటి క్యూ10 2కే 144హెచ్జెడ్ అల్ట్రా ఐకేర్ డిస్‌ప్లేతో పాటు అద్భుతమైన మాన్‌స్టర్ హాలో డిజైన్‌ను కలిగి ఉంది. పరికరం 120డబ్ల్యు అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్‌తో బలమైన 6000ఎంఏహెచ్ బ్యాటరీని కలిగి ఉంది. కేవలం 30 నిమిషాల్లో పూర్తి ఛార్జ్‌ని సాధించడం ద్వారా బ్యాటరీ సమస్యలను తొలగించడానికి రూపొందించబడింది. ఇది ట్రిపుల్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది. 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 వీసీఎస్ నిజమైన-రంగు ప్రైమరీ కెమెరా, 50ఎంపీ సోనీఐఎంఎక్స్ 816 టెలిఫోటో లెన్స్, 50ఎంపీ అల్ట్రా-వైడ్ లెన్స్, వివో అధునాతన ఇమేజింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించడం ద్వారా ఐక్యూ 13 ప్రీమియం ఫోటోగ్రఫీ అనుభవాన్ని నిర్ధారిస్తుంది.

# ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ కమిటీల నిర్మాణం



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** మహా జననేత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం తూర్పు నియోజకవర్గంలోని 21 వ డివిజన్, కృష్ణలంకలో, కరకట్టపై, ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ కమిటీల నిర్మాణం జరిగిందని ఎంఆర్పీఎస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ కో ఇన్చార్జ్ వేల్పుల సురేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ అర్బన్ ఎంఆర్పీఎస్ నాయకులు జిల్లా సురేష్ మాదిగ, ఇటికాల ఏసు, పేరెల్లి ప్రభుకుమార్, మేడి కుమారి, ఇటుకల భావన, కేతేపల్లి కుమారి, మాచర్ల ఏలియా, దూడల నరసింహారావు, వేమన ఏసు, గుండ్లపల్లి జైపాల్, చాగంటి సుందరయ్య, కత్తుల దాసు, మేడి సత్యనారాయణ, గద్దల అంజి, వేమన యెజ్జి, గద్దల జోసెఫ్, కత్తుల రాజా, కసిరి బాలు, ఊటుకూరి డేవిడ్, పందులు యేసొబు, కైతే పల్లి ఏసు పాదం, తలారి రామకృష్ణ, అబ్రహాము, కామేష్, దుప్పల సురేష్, పేరెల్లి ప్రేమ్ కుమార్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## తారక రామా నగర్‌లో...

మహా జననేత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం విజయవాడ తూర్పు నియోజకవర్గం, తారక రామా నగర్ లో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ కమిటీల నిర్మాణం జరిగిందని ఎంఆర్పీఎస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ కో ఇన్చార్జ్ వేల్పుల సురేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ అర్బన్ ఎంఆర్పీఎస్ నాయకులు జిల్లా సురేష్ మాదిగ, వేల్పుల గురవయ్య, కొమ్ము వెంకటేశ్వరరావు, రాయవరపు కళ్యాణ్, రాపాక దుర్గారావు, గోపాల్ దాస్ రమణయ్య,, కాటూరి పవన్, కొక్కిలిగడ్డ శ్రీకాంత్, వేల్పుల దేవి శంకర్, గోపి జోసెఫ్, పుట్ల రమణ, సఖినేటి ఏసు, గోపాల్ దాస్ ఏసు పాదం, ఇరుగు గురవయ్య, క్రాంతి, అనిల్, లక్ష్మయ్య, ప్రభుదాసు మేకల దుర్గారావు, ఇరుగు దుర్గ రావు, చంద్రకాంత్, ఇరుగు జయమ్మ, గోపాల్ దాస్ విజయలక్ష్మి, దామర ఝాన్సీ, కృష్ణవేణి, కొక్కిలిగడ్డ రాణి, కనకం రాహేలు, ఇరుగు ముత్తమ్మ, మేకల శరణ్య, తదితరులు పాల్గొన్నారు.





# ఆటో డ్రైవర్లతో ఎస్సై రామకృష్ణ ప్రత్యేక సమావేశం

**విస్సన్నపేట, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** ఎస్సై జి.రామకృష్ణ పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విస్సన్నపేట ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటోకు రేడియం స్టిక్కరింగ్ వేయాలి.వెనక వచ్చే వాహనాలకు ప్రమాదాలు జరగకుండ చూచే బాధ్యత మనందరిదీ అన్నారు.ఇప్పుడు శీతాకాలం మంచు కురుస్తుంది కాబట్టి సరిగ్గా ముందు ఉన్న వాహనాలు కనపడవు కాబట్టి రేడియం స్టిక్కరింగ్ ఉంటే ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉంటుంది.ఆటో డ్రైవర్ల ప్రతి ఒక్కరు రూల్స్ పాటించాలి.పత్రాలన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి,రోడ్లమీద ఆటోలు అడ్డం పెట్టకుండా తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసే బాధ్యత మనందరి మీద ఉన్నది అన్నారు.అందరూ సురక్షితంగా వాహనాలు నడపండి




గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోండి అని విసన్నపేట ఎస్సై జి రామకృష్ణ ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యాభ్యాసం నేడు అవసరం




## విజ్ఞాన విహార ఆంగ్ల పాఠశాల 40వ వార్షికోత్సవంలో హైకోర్టు జస్టిస్ కె.మన్మధరావు

**విజయవాడ మేజర్ న్యూస్ :** నిరంతరం విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అందివస్తున్న అవకాశాలను ప్రతి విద్యార్థి సక్రమమైన రీతిలో వినియోగించుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. మన్మధరావు అన్నారు. ఎనికేపాడు లోని విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా ఒక పాఠశాల నిబద్ధతతో దేశభక్తి, నైతిక విలువలు కలిగిన విద్యార్థులను దేశానికి అందించడం గర్వకారణం అన్నారు. ఈ పాఠశాల నుంచి ఎంతోమంది విజ్ఞానవంతులు దేశంలోని కీలక రంగాలలో సేవలందిస్తున్నారని ప్రశంసించారు. సమాజంలో వస్తున్న మార్పులను విద్యార్థిని, విద్యార్థులు నిరంతరం విశ్లేషించుకుని నైతికవర్తన కలిగిన మార్పులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థులు తాము పాఠ్యపుస్తకాల ద్వారా నేర్చుకున్న విజ్ఞాన సంపదను తాము ఉపాధి పొందేందుకు వినియోగించుకోవడంతోపాటు సమాజంలోని ఇతర వర్గాల అభివృద్ధికి కూడా కృషి చేయాలని సూచించారు. గత 4 దశాబ్దాలుగా క్రమం తప్పకుండా వెలువరిస్తున్న పాఠశాల వార్షిక నివేదికను అతిధులతో కలిసి ఆవిష్కరించారు. విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు బి.వి.ఎస్.టి. సాయి మాట్లాడుతూ లాభాపేక్షరహితంగా తాము నిర్వహిస్తున్న ఈ పాఠశాల ద్వారా సమాజానికి అత్యున్నత విలువలు కలిగిన పౌరులను అందిస్తున్నామన్నారు. విద్యతో పాటు విద్యార్థిని, విద్యార్థులకు వారి వారి అభిరుచిమేరకు సాహిత్య, సాంస్కృతిక, నృత్యం, సంగీతం వంటి అంశాలలో కూడా శిక్షణ ఇస్తున్నామన్నారు. రానున్న సాంకేతిక యుగంలో తమ విద్యార్థులు అద్భుతమైన ఉపాధి అవకాశాలు పొందేందుకు అవస రమైన నైపుణ్యాలను సైతం చిన్నతనం నుంచే విద్యార్థులను సమాయత్తం చేస్తున్నామన్నారు. జయప్రద ఫౌండేషన్ వ్యవస్థాపకులు తొండపు గౌతమి సరోజ, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ సిహెచ్ విజయాదిత్య, సిబార్ వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ చుక్కా సునీల్ తదితరులతోపాటు విద్య, పారిశ్రామిక రంగ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ పర్యవేక్షించారు. సభా కార్యక్రమానికి ముందు విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన శారీరక వ్యాయామ ప్రదర్శనలు, శాస్త్రీయ నృత్యాలు ఉల్లాసంగా సాగాయి.






## బార్ అసోసియేషన్ న్యాయవాదుల విధుల బహిష్కరణ

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనాలోచితంగా ప్రవేశపెట్టిన న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యూవల్ చేయుటకు 5 వకాలత్ లను తప్పనిసరిగా సమర్పించాలి అను నిబంధనను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల మనోభావాలతో చెలగాటమాడితే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటరామయ్య, వై ధనుంజయుడు, సామినేని వెంకటేశ్వరావు, ట్రెజరీ మెట్టెల ఆంజనేయులు, లైబ్రరీ సెక్రెటరీ చిన్న గాంధీ, గుంటక లక్ష్మి నారాయణ, ఏం.కృష్ణయ్య, కే.సీతారాములు, జంగా నరస రాజు, రావూరి లక్ష్మీనారాయణ,పూల నాగరాజు,బిక్షమయ్య, జె.అశోక్, అంకమరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** జాతీయస్థాయి కరాటే పోటీలలో కొమ్మారెడ్డి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఈనెల 8న గుంటూరు ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్-2024 వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో పథకాలు సాధించారు. 8 సంవత్సరాల కాటా విభాగంలో మూడో తరగతి విద్యార్థి ఎం.డి. ఫర్హాన్ ప్రథమస్థానం, తొమ్మిది సంవత్సరాల కాటా విభాగంలో నాలుగో తరగతి విద్యార్థి కే.ఎల్.జి.ఎస్ హర్షిణి ప్రథమస్థానం కైవసం చేసుకున్నారు. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి. శోభ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు, కరాటేకోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పలువురు తల్లిదండ్రులు విజేతలను అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామంలో సోమవారం జరిగిన దేవరపల్లి ధర్మయ్య కుమారుని వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, కొల్లిపర బాబిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999